


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం 30-12-2024 పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


# ఎన్ఆర్ఐ (కిమ్స్), ఎంవీపీ క్యాన్సర్ హాస్పిటల్స్ కు నోటీసులు

## ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం

## ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు లేఖపై స్పందించిన వీఎంఆర్డీఏ



**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్ :**

విశాఖ మహా నగరంలోని రెండు ప్రైవేట్ ఆస్పత్రులకు వీఎంఆర్‌డీఏ నోటీసులు జారీ చేసింది. తమ నోటీసులపై ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్‌లో ఉన్న క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్‌ను మూడు మాసాల కిందట కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి యాజమాన్యం నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. అయితే ఈ ఆస్పత్రి స్థలం లే అవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలమని, ప్రజా ప్రయోజనాల రీత్యా ఆ స్థలాన్ని గజం కేవలం రూ. 270 కి మాత్రమే వీఎంఆర్‌డీఏ విక్రయించిందని ఆ నియోజక వర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గుర్తు చేశారు. కానీ ఇప్పుడా స్థలం గజం విలువ రూ. 1.5 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకూ ఉందని అయితే నిబంధనల మేరకు 20 శాతం మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించాల్సి ఉన్నా అవేమీ చేయకుండా పూర్తి వ్యాపార సంస్థగా ఉన్న ఆ ఆస్పత్రికి వీఎంఆర్‌డీఏ ఇచ్చిన స్థల కేటాయింపును రద్దు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఒక్కో రోగి గుండె చికిత్సకు మొదటి సారి వెళితే రూ. 900, రెండో సారి వెళితే రూ. 750, న్యూరో కన్సల్టెంట్ కోసం మొదటి సారి రూ. 1200, రెండో సారి రూ. 1050, కేన్సర్ కన్సల్టెంట్ కోసం మొదటి సారి రూ. 900, రెండో సారి 750, పిల్లలు, ఎముకలు, గర్భస్థ వ్యాధులకు సంబంధించి కన్సల్టెంట్ కోసం రూ. 650 ఫీజు వసూలు చేస్తున్న ఈ ఆస్పత్రికి ప్రజలకు చెందిన భూములను ఎందుకు తక్కువ ధరకు ఇవ్వాల్సి వచ్చిందో, ఏ షరతులతో ఆ యా ఆస్పత్రులకు స్థలాలను కేటాయించారో చెప్పాలంటూ ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు వీఎంఆర్‌డీఏ ఆయా ఆస్పత్రులకు నోటీసులు జారీ చేసింది. 1990 వ సంవత్సరంలో ఎన్ఆర్ఐ కోటా కింద ఎన్ఆర్ఐ హాస్పిటల్ యాజమాన్యానికి కేటాయించిన స్థలంలో ఆసుపత్రి నిర్మాణానికి మాత్రమే ఉపయోగించాలని, అదేవిధముగా 10 నుండి 20 శాతం రోగుల శాతంలో పేదలకు ఉచితముగా వైద్యం అందించాలని, 2 సంవత్సరాలలోపు నర్సింగ్ హెూం నిర్మాణం పూర్తి చేయాలని, 15 సంవత్సరాలలోపు యాజమాన్యపు హక్కులు బదలాయించకోకూడదని, తదితర నిబంధనలతో కూడిన సేల్ డీడ్ ద్వారా కేటాయించుట జరిగిందని, అందువలన సేల్ డీడ్ లో పేర్కొన్న విధముగా అన్ని నిబంధనలను ఖచ్చితముగా పాటించవలసివున్నదని ఎటువంటి అతిక్రమణలకు తావులేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధముగా 1998 సంవత్సరంలో ఎంవీపీ కాలనీ లో క్యాన్సర్ హాస్పటల్ కు కూడా ఎన్ఆర్ఐ కోటా లోనే స్థలానికి కూడా పైన పేర్కొనబడిన షరతులతో అతి తక్కువ ధరకు, పేదలకు వైద్యం అందించాలనే సదుద్దేశంతో స్థలాలు కేటాయించబడినవని వీఎంఆర్‌డీఏ స్పష్టం చేసింది. కానీ వాస్తవాలకు, ఒప్పందాలకు మధ్య తేడా ఉండడంతో ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు తమ నోటీసులకు త్వరితగతిన వివరణ ఇవ్వకపోతే తదుపరి చర్యలు ఉంటాయంటూ వీఎంఆర్‌డీఏ ఛైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్‌లు ఆ నోటీసుల్లో హెచ్చరించారు.



# అన్ని రైళ్లకూ రిగ్రెట్టే..!

## పండుగ వేళ రైలెక్కే ఛాన్స్ లేనట్టే

## ప్రత్యేక రైళ్లకూ చాంతాడంత వెయిటింగ్ లిస్ట్

## బస్సులే ఆధారం...మరేం చేస్తాదో...ప్రభుత్వం..!

**విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ :**



సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. ఈ పెద్ద పండుగ కోసం ఏడాది కాలంగా ఎదురు చూసే చిన్నా పెద్దల మేలు కలయిక ఈ పండుగ ప్రత్యేకత. ఏడాది కాలంలో ఎన్ని పండుగలున్నా ఈ సంక్రాంతి పండుగ ప్రత్యేకతే వేరు. ఆ రోజు ఎలాంటి వారైనా తన సొంతూరుకో...సొంతింటికో...వెళ్లాలని ఉవ్విళ్లూరుతుంటారు. అందుకు గత కొద్ది రోజులు ముందుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు తలమునకలై ఉన్నారు. అయినా రైళ్లకయితే ఏ రైలులోనూ పండుగ సీజన్‌లో టికెట్ లభ్యం కావడం అంత ఈజీ అయితే కాదనే చెప్పవచ్చు. ఎందుకంటే గత నెల రోజుల క్రితమే ప్రధాన నగరాలకు అనుసంధానం చేసే రైళ్లన్నింటికీ రిజర్వేషన్ టికెట్లు ఫుల్ అయిపోయాయి. క్రిస్మస్...న్యూ ఇయర్ పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక రైళ్లలోనూ బెర్తులు హాట్ కేకుల్లా అమ్ముడు అయిపోయాయి. అయితే ఆ రైళ్లనే సంక్రాంతి వరకూ పొడిగిస్తూ అటు దక్షిణ మధ్య రైల్వే...ఇటు తూర్పు కోస్తా రైల్వేలు ప్రకటనలు మాత్రమే జారీ చేశాయి. ఆ ప్రకటనలు సోషల్ మీడియా నుంచి కొందరు లీకు వీరులు ఇతరులకు ఇలా అందించారో లేదో అలా మొత్తం ప్రత్యేక రైళ్లలో బెర్తులు నిండిపోయాయంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. ప్రత్యేక రైళ్లలో సీట్లు ఎప్పటికప్పుడు నిండిపోతున్నాయి. ఇక సొంతూళ్లకు వెళ్లే దారి కోసం దూర ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి కోసం వెళ్లిన వారు నిరీక్షిస్తున్నారు. పండుగ పూటా సొంతింటికి వెళ్లే మార్గంలేక దిక్కులు చూస్తున్నారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు అన్ని రకాల రవాణా దారులు మూసుకుపోయిన తర్వాత ఇప్పటికిప్పుడు ఎర్ర బస్సులే అందరికీ పెద్ద దిక్కుగా కనిపిస్తున్నాయి. ట్రావెల్స్ బస్సులు కూడా ఛార్జీలను పెంచేసి ప్రయాణీకుల నడ్డి విరిచేసింది. దీంతో అంతా ఆర్టీసీ బస్సుల పైనే గంపెడాశలు పెట్టుకున్నారు.

**ఉత్తరాంధ్రకు తెలంగాణ ఆర్టీసీ బస్సులు..!**

తెలంగాణాలోని హైదరాబాద్‌లో ఉంటూ సంక్రాంతి పండుగకు ఊరెళ్లాలని ప్లాన్ చేసుకుంటున్న వారికి తెలంగాణా ఆర్టీసీ శుభ వార్త అందించింది. అక్కడి నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్రలోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం వంటి ప్రాంతాలకు వెళ్లే సంక్రాంతి ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీ వందలాది బస్సులను రోడ్డెక్కించాలని చూస్తోంది. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తోందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఏపీఎస్ ఆర్టీసీ కూడా వేల ప్రత్యేక బస్సులు ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ కూడా సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ప్రత్యేక బస్సులు జనవరి 9 నుంచి 13 వరకు అందుబాటులో ఉంచనుంది.

అయితే ఈ బస్సుల్లో వీటిని సాధారణ చార్జీలతోనే నడపనున్నట్టు అధికారులు తెలిపారు. పల్లె వెలుగు, సిటీఆర్డినరీ, మెట్రోఎక్స్‌ప్రెస్‌ల్లో జీరోటికెట్ కొనసాగింపు ఉంటుందని అంటున్నారు.

# పర్యాటక కేంద్రాల్లో ప్లాస్టిక్ నిషేధం

**అరకులోయ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



పర్యాటక కేంద్రాల్లో ప్లాస్టిక్ నిషేధిస్తున్నట్టు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు. అరకులోయలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పర్యాటక సందర్శిత ప్రాంతాలైన బొర్రా గుహలు,గిరిజన సంస్కృతి మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, చాపరాయి,కటిక, తాడిగుడ, కొత్తపల్లి జలపాతాలు,వంజంగి, మాడగడ మేఘాల కొండ, ఆంధ్రా కాశ్మీర్ మిగతా 2లో

# పరవాడలో రియాల్టర్ బరితెగింపు!

- గెడ్డ వాగులో రహదారి నిర్మాణం
- చోద్యం చూస్తున్న అధికారులు



**పరవాడ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

స్థానిక పంచాయతీ కార్యాలయానికి కూత వేటు దూరంలో గెడ్డ వాగు, పంచాయతీ కాలువ ఆక్రమించి ఒక రియాల్టర్ తన భూములకు రహదారి నిర్మిస్తే అధికారులు చోద్యం చూస్తున్న సంఘటన పరవాడలో చోటుచేసుకుంది .ఈ ఆక్రమణపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం. గతంలో మరుగు దొడ్లుగా ఉపయోగించిన స్థలాన్ని అక్కడ నిర్మించిన ప్రహరీ గోడను తొలగించి ఒక రియాల్టర్ తన భూములకు బహిరంగంగా రోడ్డు నిర్మాణం చేపట్టాడు. గెడ్డ వాగులో పంచాయితీ మురుగు నీరు పోవడానికి కాలువ నిర్మిస్తే దానిపైన కూడా గ్రావెల్ వేసి తన భూములోనికి రియాల్టర్ రహదారి వేసుకున్నాడు. ఇంత జరిగినా పంచాయితీ, రెవెన్యూ అధికారులు మాత్రం ఆక్రమణదారుల వివరాలు తమకు తెలియవని వివరాలు తెలుసుకుంటున్నామని అంటూ కాలయాపన చేశారు తప్ప ఆక్రమణ తొలగించడానికి కానీ ఆక్రమణ పై క్రిమినల్ కేసు నమోదు చేయడానికి కానీ ముందుకు రాలేక పోయారు. దీంతో స్థానికంగా కొందరు యువత ప్రభుత్వ భూమి గెడ్డ వాగులు ఆక్రమణకు గురైతే రెవెన్యూ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని అంటూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు పరవాడలో రోజురోజుకు ప్రభుత్వ భూములలో ఆక్రమణలు పెరిగిపోతూ ఉండడం వీటికి ఇక్కడ కొందరు రెవెన్యూ ఉద్యోగులు సహాయ సహకారాలు అందించడంతో విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది .అధికారులకు ఫిర్యాదు చేసిన ఆక్రమణ దారులతో కుమ్మక్కవుతున్నారని ఆరోపణలు ఇక్కడ వినిపిస్తున్నాయి. గత ఆరు నెలలుగా పరవాడ గ్రామంలో సుమారు 10 కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు గెడ్డ వాగులు ఆక్రమణలకు గురైన ఇక్కడి రెవెన్యూ పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు ఉన్నారని అపవాదును ఉన్న వారు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పరవాడలో జరుగుతున్న ప్రభుత్వ భూములు గెడ్డ వాగులలో ఆక్రమణలపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములు గెడ్డ వాగులు రక్షించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



# సీతంపేట పర్యాటక ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**సీతంపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

సీతంపేట ఏజెన్సీ అందాలను మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆడలి వ్యూ పాయింట్, ఎన్టీఆర్ అడ్వాంచర్ పార్క్, బెనరాయి జలపాతాలను సందర్శించారు. ఎన్టీఆర్ అడ్వాంచర్ పార్క్ లో పలు సాహస క్రీడలను ఎంజాయ్ చేశారు. హ్యాంగింగ్ బ్రిడ్జి, ఆర్చరీ, షూటింగ్ వంటి క్రీడలను చేసి ఆనందంగా గడిపారు. అలాగే టూరిస్ట్‌లు మెట్టుగూడ జలపాతం, ఎడ్వంచర్ పార్కు వద్ద బోటు షికారు వంటి సాహస కృత్యాల్లో పాల్గొన్నారు.

# ఖైదీలు జైలు నిబంధనలు పాటించాలి

## నిషిద్ధ వస్తువులను తీసుకురాకూడదు :పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చీ



**ఆరిలోవ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

విశాఖ కేంద్ర కారాగారం కు ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి ఆలపాటి గిరిధర్, విశాఖ పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చీ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ ఖైదీలు తప్పనిసరిగా జైలు నిబంధనలు పాటించాలి. ఎవరూ నిషిద్ధ వస్తువులను (గంజాయి, మొబైల్ ఫోన్లు, బీడీలు వంటి నిషిద్ధ వస్తువులను) జైలు లో కి తీసుకెళ్లకూడదు. వినియోగించారదు అని తెలియజేశారు. ఎవరైనా నిషేధిత వస్తువులు కలిగి ఉంటే, అతనిపై మిగతా 2లో

# ఒకటి నుంచి 'గ్రేటర్'లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

## అతిక్రమిస్తే చట్టబద్ధమైన చర్యలు :నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖపట్నం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



మహావిశాఖలో జనవరి ఒకటి నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ తో కలసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై ప్రత్యామ్నాయాలు మరియు ఇన్స్ పెక్షన్ సిద్ధాంతాలుపై స్కిల్ అప్ గ్రేడేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జోనల్ కమిషనర్లు, ఏ ఎం ఓ హెచ్ లు, శానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, స్ట్రీట్ వెండర్స్, వర్తక, వ్యాపారస్తులుతో అలాగే అన్ని జోన్ల కార్యదర్శులతో జూమ్ యాప్ ద్వారా ప్లాస్టిక్ నిషేధముపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ యావత్ ప్రపంచాన్ని శాసిస్తు న్న ప్లాస్టిక్ భూతాన్ని విశాఖ నగరం నుండి తరిమి కొట్టాలని, ప్లాస్టిక్ పై గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్లాస్టిక్ భూమిలో కలవడానికి రెండు మూడు వందల సంవత్సరాలు పడుతుందని, మానవాళితోపాటు జల, చర జీవరాసులుకు ఎంతో హాని కలుగుతూ, తద్వారా కేన్సర్, భయంకర వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు. కలుగుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులు ప్రత్యమ్నాయ వస్తువులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించాలన్నారు. అందుకు తగిన విధంగా మార్కెట్లు, రైతు బజార్లు, పళ్ళ దుకాణాలు వద్ద అవగాహన కార్యక్రమాలు మరియు ప్రత్యామ్నాయ వస్తువుల స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని మేయర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల లోపువున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని, అతిక్రమించి జనవరి 1వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడిన దుకాణాల నుండి మిగతా 2లో

# ఖైదీలు జైలు నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్య తీవ్రంగా ఉంటుంది అని హెచ్చరించారు. రౌడీ షీట్లు ఉన్న ఖైదీలు మంచి ప్రవర్తనపై విడుదల అయితే మీ నైపుణ్యాల ఆధారంగా మేము ఉద్యోగ అవకాశాలను చూపుతాము అని అన్నారు. కోస్తా ఆంధ్రప్రాంతం, రాజమహేంద్రవరం జైళ్ళ ఉప శాఖాధికారి ఎమ్.ఆర్ రవికిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ-ములకతను, ఫిజికల్ ఇంటర్వ్యూలు విని యోగించుకోవాలి, మీ కుటుంబాలతో మంచి సంబంధాన్ని కొనసాగించాలి అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో పర్యవేక్షణాధికారి యమ్. మహేష్‌బాబు, ఇతర జైలు అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రాల్లో ప్లాస్టిక్ నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

లంబసింగిలలో ప్లాస్టిక్ నిషేధించామన్నారు. నూతన సంవత్సరం జనవరి ఒకటో తేదీ బుధవారం నుంచి ప్లాస్టిక్ పై నిషేధం అమల్లోకి రానుందని ఆయన చెప్పారు.ప్లాస్టిక్ వస్తువులతో ముప్పు వాటిల్లుతోందని గుర్తించి నిషేధం విధించి, ప్లాస్టిక్ పై నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్టు ఆయన తెలిపారు. తమ ఆదేశాలను అనుసరించి ప్లాస్టిక్ నిషేధం పై ఆయా మండలాల తహాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తారన్నారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వస్తువులు విక్రయించకుండా,వినియోగించకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు.ప్రజలకు,పర్యాటకులకు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంపై పలు పర్యాయాలు అవగాహన కల్పించామని, అవసరమైతే మళ్లీ అవగాహన కల్పిస్తామని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మీ అభిషేక్ స్పష్టం చేశారు.

## ఒకటి నుంచి 'గ్రేటర్'లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

అపరాధ రుసుముతో పాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఇప్పటికే ప్రజలకు 45 రోజుల పాటు అవగాహన కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రతి వ్యాపారస్తునికి డిసెంబర్ 30వ తేదీలోగా నోటీసులు జివిఎంసి అధికారులు అందిస్తారన్నారు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న చిన్నచిన్న వ్యాపారస్తులకు మొదటిసారి 2500, రెండోసారి 5000 తోపాటు వారి ట్రేడ్ లైసెన్సును రద్దు పరచడం జరుగుతుందని, అలాగే జీఎస్టీ పరిధిలో ఉన్న పెద్ద వ్యాపారస్తులు మొదటిసారి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించినా, సరఫరా చేసినా, వినియోగించినా, తయారు చేసినా వారికి మొదటిసారి పట్టుబడితే 20 వేల రూపాయలు, రెండవసారి 40 వేల రూపాయలు అపరాధ రుసుముతో పాటు వారి యొక్క అన్ని వ్యాపార లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కలెక్టర్ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జోనల్ స్థాయిలో జోనల్ అధికారులతో పాటు శానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు అందరూ జనవరి ఒకటి నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఏ వ్యాపారస్తులు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కమీషనరు ఆదేశించారు. అనంతరం సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై జరుగు నష్టాలను, సంభవిస్తున్న వ్యాధులను కేజీహెచ్ చర్మ వ్యాధి వైద్యులు ప్రొపెసర్ రాజు, ఆంకాలజీ ప్రొపెసర్ కుమారి వివరించారు. అనంతరం సెంటర్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్ టెక్నాలజీ డైరెక్టరు మరియు హెడ్ డా.చంద్రశేఖర్ ప్లాస్టిక్ వస్తువులలో రకాలు, వాటి వలన కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వస్తువులను గుర్తించే కోడ్ లను, వాటి వివరాలను పిపిటీ ద్వారా విపులంగా అందరికి వివరించారు. అనంతరం సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేందుకు కావలసిన సమాచారంతో కూడిన సే నోటు ప్లాస్టిక్ అనే హ్యాండ్ బుక్ ను మేయర్, కమిషనర్ విడుదల చేశారు.ఆ ప్రాంగణంలో సింగిల్ ప్లాస్టిక్ వస్తువులు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను తయారీ అమ్మకాలు చేస్తున్న వ్యాపారస్తుల వస్తువుల ప్రదర్శనను మేయర్ ,కమిషనర్ సందర్శించి వారికి పలు సూచనలు చేశారు.

## జగన్ చేసిన అవినీతే రాష్ట్రంలో నేడు విద్యుత్ బారాలు పడ్డాయి..

### విలేకరుల సమావేశంలో కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి

డిసెంబర్ 28, గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్)



వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అవినీతి వల్లే రాష్ట్రంలో రూ.1.29000 కోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై పడ్డాయని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విమర్శించారు. శనివారం గుమ్మలక్ష్మీపురం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్ దే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపి హయాంలో విద్యుత్ చార్జీలు పెంచి ఇప్పుడు మీరే ధర్నాలు చేయడం ప్రజలను మోసం చేయడమే కదా అని ప్రశ్నించారు. జగన్ అవినీతి అసమర్థతతో వినియోగదారులపై రూ.32,166 కోట్లు భారం పడిందన్నారు. విద్యుత్ సంస్థలపై రూ.49,596 కోట్లు అప్పులు పెరిగాయన్నారు. వీటిపిఎస్, కృష్ణపట్నం ధర్మల్ ప్లాంట్ ఏర్పాటులో జాప్యంతో రూ.12,818 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. పోలవరం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ జాప్యంతో రూ.4,737 కోట్లు నష్టం జరిగిందన్నారు. స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోలుతో రూ.2,691 కోట్లు నష్టం వచ్చిందన్నారు. ఏడాదికి 7వేల మెగావాట్ల సోలార్ పవర్ (సెకి )రూ.3,850 నష్టం వాటిల్లిందన్నారు.ఎపి డిస్కంలు, ఎపిపిడిసిఎల్ వైఫల్యాల తో రూ.9,618 నష్టం రాగా, జెన్ కో ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల రూ.3,135 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. మొత్తం గా రూ.1,29,503 నష్టం కు జగనే కారణం అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో పదిసార్లు విద్యుత్ భారాలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారని ఆరోపించారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్లు నష్టం జరిగిందన్నారు. జెన్ కో విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గుకారణంగా ఉందన్నారు. నాణ్యమైన బొగ్గు తగినంత పెట్టుకోకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గింది అన్నారు. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసిన నాటి జగన్ సర్కార్ ఒక కొత్త విద్యుత్ ప్లాంట్ ను కూడా నిర్మించలేదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు,స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్ల కోసం అధిక రేట్లు కొనుగోలు చేయడంతో వేలకోటలో నష్టం వచ్చింది అన్నారు. ఇన్ని రకాల కారణాలతో ప్రజలపై విద్యుత్ బారాలు వేసిన జగన్ ఆ నిందని కూటమి ప్రభుత్వంపై మోపడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, గరుగుబిల్లి మండల మాజీ ఎంపీపీ మర్రపు పురుషోత్తం నాయుడు, తెదేపా నాయకులు కొనిస మన్మధరావు, బంకు పల్లి రామారావు, తదితరులు ఉన్నారు.

## జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా పంచాయతీకి కొత్త బోరు మంజూరు

### బోరు తవ్వకం ప్రారంభించిన సర్పంచ్ గౌరీ శంకర్రావు

గుమ్మలక్ష్మీపురం. డిసెంబర్ 27, మేజర్‌న్యూస్



జీవన్ మిషన్ పథకంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం పంచాయతీకి కొత్త బోర్ మంజూరు అయ్యిందని సర్పంచ్ గౌరీ శంకర్రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ,జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీ లో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని కొత్త బోర్ కి ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రవీణ్ కుమార్ ద్వారా ప్రపోజల్స్ పంపించడం జరిగిన మేరకు శుక్రవారం బోరుకు మంజూరు వచ్చాయనీ, అందులో భాగంగా బోర్ తవ్వకమనేది జరుగుతుందన్నారు. గుమ్మలక్ష్మీపురం పంచాయతీలో రానున్న వేసవిలో గుమ్మలక్ష్మీపుర లో రక్షిత మంచినీటి పథకం వాటర్ ట్యాంక్ కి కనెక్ట్ చేస్తామని, దీంతో పంచాయతీలో ప్రజలకు నీటి సమస్య తగ్గుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిషోర్, గ్రామస్తులు కొనిస మన్మధ రావు, పెద్దింటి పాపారావు, సచివాలయ సిబ్బంది సందీప్ కుమార్, ఈశ్వరరావు, మహిళా పోలీసు లక్ష్మి, మండల సచివాలయ సర్వేయర్ తేజ, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## కందికొత్తలు పండుగలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం. డిసెంబర్ 27, మేజర్‌న్యూస్

గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న కందికొత్తలు పండుగలో శనివారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ కందికొత్తల పండగ లో తాడికొండ చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు హాజరయ్యారు. గిరిజన సాంప్రదాయానికి ప్రతికగా ప్రతి ఏడాది ఈ కందికొత్తలు పండుగను ఏజెన్సీలో గిరిజనులు నిర్వహిస్తారు. ప్రతి ఏట డిసెంబర్ చివరి వారంలో ఈ కందికొత్తల పండుగను జరుపుకుంటారు. కొండ పోడులో సాగుచేసిన కందులు, జొన్నలు, రాగులు, కొర్రలు, వరి పంటను ముందుగా గిరిజన దేవతలకు ( గొడ్డలమ్మ, సతరమ్మ ) నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం వాటిని ఆహారంగా స్వీకరిస్తారు. పండగ జరిగే వరకు పంట చేతికి వచ్చిన వాటిని ఆహారంగా తీసుకోరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కందికొత్తలు సందర్భంగా తోటి మహిళలతో దింసా నృత్యాన్ని చేశారు. చాలా ఉల్లాసంగా, ఉత్సాహంగా చుట్టుపక్కల గ్రామాలు ప్రజలందరూ పాల్గొన్నారు.

## రస్తా ఆక్రమణలపై రెవెన్యూ సిబ్బంది పరిశీలన

పూసపాటిరేగ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్




మండలంలోని వారం రెవిన్యూ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. పోరాం గ్రామం నుంచి చౌడమ్మ అగ్రహారం వరకు ఉన్న లింకు రోడ్డును రాస్తా భూములో నుంచి కాకుండా రైతు కవిత నాయుడు కు చెందిన జరాయితీ భూములో నుంచి గ్రావెల్ రోడ్డును వేయడంతో ఆ జిరాయితీ భూమికి చెందిన రైతు తవిటి నాయుడు జిల్లా గ్రీవెన్స్‌లో గతంలో ఫిర్యాదు చేశారు. తాజాగా పోరాం రెవిన్యూ సదస్సులో కూడా ఇదే సమస్యపై తాసిల్దార్ గోవిందు వద్ద మరోసారి ఫిర్యాదు చేశారు. దీనితో స్పందించిన తాసిల్దార్ గోవింద సూచన మేరకు మండల సర్వేయర్ గణపతి, సహాయ సర్వేయర్ జనార్ధన రైతు తవిటి నాయుడు సమక్షంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రైతు తవ్విటి నాయుడు అంగీకారం లేకుండా జరాయితీ భూమిలో రహదారిని నిర్మించడం విరుద్ధమేనని మండల సర్వేయర్ గణపతి అంగీకరించారు. ప్రస్తాలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం కూడా పద్ధతి కాదని, అక్రమ నిర్మాణాలు తొలగించి రస్తా స్థలాన్ని రహదారి నిర్మాణాన్ని కూడా వినియోగించుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించే విధంగా సహకరించాలని కోరుతూ అక్రమ నిర్మాణదారులకు సూచించారు. లేని పక్షంలో నోటీసుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవిన్యూ సిబ్బంది హెచ్చరించారు.

## విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్‌దే..

### వైసిపి ఉనికి కోసమే ధర్నాల డ్రామాలు - కూటమి 6 నెలలపాలన ప్రజానురంజకం : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్

జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఒక ప్రకటనలో అన్నారు . విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో ప్రజలు అందరూ గమనించి గడిచిన ఎన్నికల్లో బుద్ది చెప్పారు అని,గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఉన్న ఒప్పందాలను రద్దు చేసి కమిషన్లకు కక్కుర్తిపడి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట విద్యుత్ రంగాన్ని కుప్పకూల్చి,ప్రజలపై భారంమోపారని ,తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు జగన్ చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ వైసీపీ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు . ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదుఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్టవేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని రమణమూర్తి తెలిపారు.

### జగన్ వి తుగ్లక్ డ్రామాలు

జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయి తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ఇంకెన్నా డ్రామాలు ఆడతాడో చూడాలన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా.... ప్రజలను ఆయన్ని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు. ఆయన గాల్లో వచ్చి...గాల్లో తిరిగారని, ఎన్నడూ రోడ్డు మీదనడవలేదని మండిపడ్డారు. ఈరోజు ధర్నాల డ్రామాకు తెరతీశారని, విద్యుత్ ఛార్జీల పెరుగుదలపై దమ్ముంటేచర్చకు రావాలని జగన్ కు మంత్రి సవిత సవాల్ విసిరారని, చర్చకు వచ్చి ధరల పెరుగుదలకు కారణం ఎవరు నిరూపించుకోవాలని, 6 నెలల కాలంలో తమది మంచి ప్రభుత్వమని నిరూపితమైందన్నారు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి .

## మాజీ ఉపసర్పంచ్ పైడా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం. డిసెంబర్ 29, మేజర్‌న్యూస్

ఇటీవల మృతి చెందిన గ్రామ పెద్ద, మాజీ ఉపసర్పంచ్ పైడా అప్పారావు కుటుంబాన్ని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం పరామర్శించారు. పైడా అప్పారావు గుమ్మలక్ష్మీపురం పంచాయతీకి చిరపరచుతులని, ఆయన గుమ్మలక్ష్మీపురం పంచాయతీ కు ఎన్నో ప్రజాపయోగకరమైన పనులను చేపట్టారని గుర్తు చేశారు. అటువంటి బాధ్యతాయుతమైన, ఖచ్చితత్వం తో కూడిన పెద్ద మనుషులు నిరాడంబరలు మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆ రోజుల్లో గుమ్మలక్ష్మీపురం పంచాయతీ ఎటువంటి అభివృద్ధి చెందని రోజుల్లో కూడా ప్రజల మధ్య ఉండే పంచాయతీకి ఎంతో సేవ చేశారని అన్నారు. ఈ సందర్భంగా పైడా అప్పారావు లేని లోటును కుటుంబ సభ్యులు భర్తీ చేయాలని కోరారు. అప్పారావు పెద్ద కుమారుడు పైడా కొండలరావు విలేకరిగా చేస్తున్న నేపథ్యంలో అతని అడుగుజాడల్లో కుటుంబ సభ్యులు నడుచుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట గరుగుబిల్లి మాజీ ఎంపీపీ మర్రపు పురుషోత్తమ నాయుడు, తెదేపా నాయకుడు ఉన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక ఐతమ్ హేక్న్

టెక్కలి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్



ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల నిర్వహి స్తున్న జాతీయ స్థాయి హేక్తాన్ ఆవిష్కార్ సమస్కల పరిష్కార వేదికని హైదరాబాదు సిసిసి డిజిటల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ సిఈఓ నాగవీర్ వుండవల్లి అన్నారు. ఈ మేరకు 48 గంటల హేక్తాన్ ప్రారం భోత్సవంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తర గతి గదుల్లో నేర్చుకున్న నైపుణ్యతలను వ్యక్తీకరిం చుటకు ఈ విదేక ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వ్యక్తిగతంగా, సామాజికంగా ఉన్న సమస్యలను సాంకేతికత ద్వారా పరిష్కారం చూపడమే విద్య యొక్క ఆవస్యకతని చెప్పారు. ప్రతీ విద్యార్థికి లక్ష్యం ఉండాలని ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. ఒక్కో విద్యార్థి భారతంలోని అర్జునులేనని ద్రోణాచార్యుల వంటి నేటి ఆచార్యుల మార్గదర్శకత్వంలో లక్ష్యాలను చేదించాల న్నారు. తక్కువ శ్రమ, డబ్బు, కాలం ఆదా కావడంమే నూతన ఆవిష్కార్ లక్ష్యం కావాలన్నారు. భవిష్యత్ కాలమంతా కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) దేనని ఆయన వివరించారు. ఏ రంగంలో నైనా విద్యార్థులు రాణించాలంటే ప్రధానంగా స్కిల్ ఐక్యూ, రోల్ ఐక్యూ విధిగా ఉండాలన్నారు. స్కిల్ ఐక్యూ అంటే తెలుసుకున్న నైపుణ్యతలను బహిర్గతం చేయడం, రోల్ ఐక్యూ అంటే ఒకే వ్యక్తి ఏదైనా ఒక ప్రాజెక్టును రూప కల్పణ చేసి ఆచరనలో పెట్టడమని అన్నారు. ఇటు వంటి లక్షణాలు కలిగిఉన్న వ్యక్తులు సర్వత్రా గుర్తింపు పొందుతారన్నారు. కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు , డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతీ ఇంటిలో ఒక ఎంటర్పెన్యూర్ ఉండాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కంపెనీల కు కావలసిన ప్రాక్టికల్ నాలెడ్జ్ ను వృద్ధి చేసుకోడానికి ఇటువంటి వేదికలు దోహద పడతాయన్నారు. దేశంలోని 19 రాష్ట్రాల నుండి 50 వరకు విద్యార్థి బృందాలు పాల్గోవడం ఆనందంగా ఉందన్నారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి నినాదాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావిదానంలో ఎన్నో మార్పులు తీసుకు వస్తున్నాయని, నైపుణ్యతలు వృద్ధి చేయుటకు అనేక సంస్కరణ లు చేపడుతున్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రిన్సి పాల్ డా.ఎ.ఎస్. శ్రీనివాసరావు, పలువురు డీన్లు, అసోసియేట్ డీన్లు, హెచ్చడిలు హేక్అన్ కన్వీనర్ డా.జి.సతీ ష్కుమార్, స్పాన్సర్ షిప్ లీడ్గా డాక్టర్ ఎం.వి.ఎన్. ఎస్. సంతోష్ కుమార్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ జె.సురుష్ కుమార్, గిరీష్ కుమార్, స్టూడెంట్ కన్వీనర్గా సాయిశ్రీనివాస్, కో-కన్వీనర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పనిచేయనున్న విద్యుత్ బిల్లు వసూలు కేంద్రాలు

### - విశాఖపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.శ్యాంబాబు

విశాఖపట్నం,డిసెంబర్ 29, మేజర్‌న్యూస్

విశాఖపట్నం జిల్లాలోని ఏపీఈపీడీసీఎల్ రెవిన్యూ కార్యాలయాలలో విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు 29వ తేదీ ఆదివారం పనిచేస్తాయని విశాఖపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. శ్యాంబాబు శనివారం ఒక ప్రకటలో తెలిపారు. అదే విధంగా ఏపీఈపీడీసీఎల్ వెబ్సైటు ద్వారా, ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చున్నారు. రెవిన్యూ కార్యాలయాలతో పాటు సెక్షన్ ఆఫీస్ కౌంటర్లు, ఏటీపి సెంటర్లలో కూడా ఆదివారం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చున్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బిల్లులను సకాలంలో చెల్లించాలని శ్యాంబాబు విజ్ఞప్తి చేసారు.

## యుటిఎఫ్ ప్రచార యాత్రను విజయవంతం చేయాలి

### ఎంఆర్సి భవనం ముందు పతాకావిష్కరణ చేసిన మునిస్వామి -50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలలో యుటిఎఫ్ జైత్రయాత్ర



తెర్లాం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్

ఈనెల 26 నుంచి 28 వరకు జరుగు ప్రచార యాత్రను విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు గర్భాపు మునిస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎంఆర్సి భవనం ఆరుబయట జరిగిన పార్టీ జెండా పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పటై 50 వసంతాలు పూర్తిచేసుకునే స్వర్ణోత్సవాల జరిపించుకోవడం చాలా సంతోషదాయకమన్నారు ఏ ఆశయంతో యుటిఎఫ్ ఏర్పాటు జరిగిందో దానిని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల సమస్యలతో పాటు ప్రాథమిక విద్య బలోపేతం కోసం చేసిన పోరాటం అద్వితీయమన్నారు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి కృషిచేసిన ఏకైక సంఘం యుటిఎఫ్ అని తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేసే దిశగా సంఘం మరింత పోరాటాన్ని ఉదృతం చేసైనా సాధించుకోవాలన్నది మన కార్యాచరణలో ఇది ఒక భాగమని అది మన కామ్రేడ్స్ అందరూ గుర్తించాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏ సమస్య పరిష్కారానికైనా ఆ సంఘం ఐక్యమత్యంతో సాధించుకోవడం అనేది జగమెరిగిన సత్యంగా భావించాలన్నారు అలాగే రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన్ రావు మాట్లాడుతూ జనవరి 5 6 7 8 తేదీలలో కాకినాడ పి సి ఆర్ గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్లో జరుగు 17వ విద్య వైజ్ఞానిక సదస్సులను విజయవంతం చేసేందుకు ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు ఆనాటి సభను విజయవంతం చేసేందుకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆనాటి సభలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ హాజరుకానున్నారని మన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. అలాగే రాష్ట్ర పార్టీ గౌరవ అధ్యక్షులు డి రాము మాస్టారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరూ ఐకమత్యం సంఘీభావం అత్యవసరమన్నారు ఏ పోరాటానికైనా సమిష్టి కృషి బలం విజయానికి మూల కారణమన్నారు. అదేవిధంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి. శంకర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని ఉన్నా యుటిఎఫ్ సంఘం విజయబాటలో నడుస్తూ అందరికీ విజయా నందిస్తూ ప్రతి ఒక్కరే సమస్యను పరిష్కరిస్తూ విజయవంతంగా నడుస్తున్న సంఘాన్ని మరో యాభై వేలు ముందుకు తీసుకువెళ్లే దిశగా అందరూ కృషి చేయాలని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ ఉపాధ్యాయులు బి ఉమామహేశ్వరరావు వై సూర్యనారాయణ ఎం శ్రీనివాసరావు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాలనలో విద్యుత్ కొనుగోళ్లు పేరుతో ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు నష్టం చేసింది వైకాపానే..

శ్రీకాకుళం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:



విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారంటూ ఆందోళన చేసే అర్హత వైకాపాకు లేదని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ధ్వజమెత్తారు. వైకాపా ఐదేళ్ల పాలనలో విద్యుత్ కొనుగోళ్లు పేరుతో ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లేలా చేసి ప్రజలను మోసం చేశారన్నారు. నగరంలోని విశాఖ-ఏ కాలనీలోని తన కార్యాలయంలో విలేకరులతో శనివారం మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి నేటి వరకు కరెంట్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. వైకాపా పాలనలో అధిక రేటుకు విద్యుత్ను కొనుగోలు చేసి దోపిడీకి పాల్పడిన అవినీతిపరులంతా రాష్ట్ర ఖజానాకు చేసిన నష్టాన్ని పూడ్చేందుకు తమ ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. తక్కువ ధరకే దొరికే విద్యుత్ను ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పెనుభారాన్ని వైకాపా ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థలపై మోపారన్నారు. అన్ని వ్యవస్థల్లోనూ అవినీతి కేంద్ర బిందువుగా చేసుకొని ఐదేళ్ల పాటు ప్రజాధనాన్ని లూటీ చేసిన వైకాపా నేతలు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ధర్నాలు చేస్తున్నారని గొండు శంకర్ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల వ్యవహారంపై దమ్ముంటే వైకాపా శ్రేణులు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ అన్ని వ్యవస్థల పనితీరు మెరుగుపరుస్తూ సమిష్టిగా ముందుకు సాగుతున్నామన్నారు. ఉనికి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడపాదడపా ఇలాంటి కార్యక్రమాలు చేసుకుంటున్నారని గొండు శంకర్ ఎద్దేవా చేశారు. ప్రజా విశ్వాసంతో పాటు పార్టీ శ్రేణుల నమ్మకాన్ని కూడా వైకాపా కోల్పోయిందని ఆయన విమర్శించారు. తమ పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ శీర రమణయ్య, టిడిపి నాయకులు చిట్టి మోహన్, పాండ్రంకి శంకర్, ఎందు చిన్నారావు, పంచిరెడ్డి అప్పలనాయుడు తదితరులున్నారు.

## 15గ్రామాల్లో పీసా ఎన్నికలు

సీతంపేట, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :



పీసా ఎన్నికలలో భాగంగా శనివారం నిర్వహించిన 15 గ్రామసభలలో 14 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవం కాగా దాసుపురం గ్రామంలో ఎన్నికలు జరిగినట్లు పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం 17 గ్రామాల్లో పీసా ఎన్నికలు నిర్వహించనున్నట్లు పీవో తెలిపారు.

## మొక్కుబడిగా బడ్జెట్ సమావేశం

### -వేతనాల బకాయిల కోసం నిలదీసిన ఎంపీటీసీ సభ్యులు




సంతబొమ్మాళి, డిసెంబర్ 29,(మేజర్ న్యూస్):

మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలంటే మొత్తం సభ్యుల్లో మూడో వంతు హెూజరయితే మాత్రమే సమావేశం నిర్వహించాలి. సరిపడ సభ్యులు హెూజరుకాకుంటే వేరే రోజుకు సమావేశం వాయిదా వేయాలని నిబంధనలు చెబుతున్నాయి. అయితే సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయ అధికారుల నిబంధనలు తుంగలో తొక్కి మండల బడ్జెట్ సమావేశం జరిగింది. మండల పరిషత్ 2024-25 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్ 2025-28 సంవత్సరపు బడ్జెట్ ఆమోదం కోసం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిటిసి సభ్యులు హెూజరు కావాలని ఎంపిడివో కార్యాల యం అధికారులు ఆహ్వానం పలికారు. మండల పరిషత్‌లో 20 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా మూడో వంతు ఏడుగురు హెూజరు అయితే కోరం పూర్తయి అప్పుడు సమావేశం ప్రారంభించాలి. అయితే శనివారం జరిగిన సమావేశానికి ఎంపిపి మేరుగు రాజేశ్వరి, నౌపడ 2 ఎంపిటిసి సుధాకర్, లక్కివలస ఎంపిటిసి చింతల రాజులు, చినతుంగాం ఎంపిటిసి వాడరేవు జగది మాత్రమే హెూజరయ్యారు. కేవలం నలుగురు సభ్యులు మాత్రమే హెూజరుకాగ ఏకంగా ఎంపీడివో జయంత్ ప్రసాద్ సభలో తొలి పలుకు పలికి సమావేశం ప్రారంబించడంతో విస్మయం వ్యక్తం చేశారు. సభలో కార్యాలయంలో ఏవో కుమార్ బడ్జెట్ చదువుతుండగా మధ్యలో ఆర్‌హెచ్ ఎంపీ టీసీ సభ్యుడు సవర రాజు వచ్చారు. సభ పూర్తవుతుందన్న సమయంలో మేఘవరం ఎంపిటిసి సూరాడ రాజారావు వచ్చారు. సమావేశాల అనంతరం మండల పరిషత్ అధికారులు రాజారావుతో రిజిర్లలో హెూజరు పత్రికలో సంతకం చేశారు. అయినపట్పటికీ అరుగుల సభ్యులు మాత్రమే ఉండగా కోరం పూర్తి కాకపోయినా ఏకంగా 2024-25 ఆర్థిక సంవత్సరం గాను 51కోట్ల 78 లక్షల 2 వేల 945 రూపాయలతో సవరణ బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 57 కోట్ల 8 లక్షల 62వేల 804 రూపాయతో ఆమోదించారు.తమ వేతన బాకాయి లు వెంటనే చెల్లించాలని ఎంపీటీసీ సబ్యులు నిలదీశారు.

## సాలూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు పునఃప్రారంభం



సాలూరు, డిశంబర్ 29, మేజర్ న్యూస్:

సాలూరులో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం సాలూరు పట్టణంలో శరవేగంతో పునఃప్రారంభమౌతున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2019లో ఎమ్మెల్సీగా, టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేసిందన్నారు. 2019లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. గిరిజన, పేద ప్రజల చిరకాల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణమని తెలిపారు. ఎక్కువ పంచాయితీలు ఉన్న సాలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆపద వస్తే సాలూరులో ముప్పై పడకల ఆసుపత్రి మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితులలో విజయనగరం, విశాఖపట్నం పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. మార్గమధ్యలో పెషేంట్లు మరణించారనే వార్త తెలిసినప్పుడు చాలా బాధగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి స్పందిస్తూ తక్షణమే నాలుగు కోట్ల రూపాయల నిధులు ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రి పనులను శరవేగంతో పునఃప్రారంభించడం జరిగిందని వివరించారు.

# ఎజెండాలోని అభివృద్ధి కార్యక్రమాలు నెరవేర్చేందుకా? నిలిపేందుకా?

## పనుల తీరుపై కౌన్సిలర్లు ఆగ్రహం

**పలాస, డిసెంబరు 29, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో శనివారం మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన అభివృద్ధి కార్యక్రమాలు నెరవేర్చేందుకా లేక నిలిపేందుకా అంటూ పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. ఈ సందర్భంగా కౌన్సిల్ బాడీ తొలి సమావేశంలో అభివృద్ధి పనులపై చేసిన తీర్మానాలు నేటికీ పూర్తి కాలేదని కొత్తగా అభివృద్ధి పనులు అజెండాలో పొందుపరిచి ఆమోదం కోరుతున్నారని అయితే ఈ పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారంటూ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, మున్సిపల్ విప్ దుర్గా శంకర్ పండా, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు,పిచ్చుక అజయ్, జోగ త్రివేణి,తంగుడు ఆశారాణి,బెల్లాల శ్రీనివాసరావు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు చైర్మన్ గిరిబాబు బదులిస్తూ అభివృద్ధి పనులకు నిధులు ప్రాధాన్యత క్రమ పద్ధతిలో చేపడుతున్నామని అన్నారు.కౌన్సిల్ బాడీ ఏర్పడి మూడున్నర ఏళ్లలో ఏఏ వార్డులలో ఎన్ని పనులకు ఆమోదం తెలిపారు, ఎన్ని పనులు పూర్తయ్యాయి వంటి వివరాలు అందుకున్న కౌన్సిలర్లు తమ వార్డులలో నిలిచిన అభివృద్ధి పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.2021 నుండి ఆమోదించిన పనులే నేటి వరకు ప్రారంభం కాలేదని, కొన్నింటికి ఎస్టిమేషన్ కూడా వేయలేదని, కొన్ని వార్డులలో ఒకటి రెండు పనులు మాత్రమే చేపట్టారని, మరికొన్ని వార్డులలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఇలా అయితే తాము ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలంటూ పలువురు కౌన్సిలర్ లు ప్రశ్నించారు.తమ పదవీకాలంలో తమ తమ అవార్డులను అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనలతో సమావేశాలకు హాజరవుతున్నామని, అన్ని వార్డుల్లో జరిగే పనులకు ఆమోదం తెలుపుతున్నమని కాంట్రాక్టర్లు రాకపోవడం,అధికారులు ఎస్టిమేషన్ వేయకపోవడం,టెండర్లు పిలవకపోవడం వంటి నిర్లక్ష్య ధోరణి వల్ల వార్డులలో అభివృద్ధి పనులు జరగడం లేదని అలాంటప్పుడు తాము కౌన్సిలర్లుగా ఉండి వార్డుకు గాని మున్సిపాలిటీ గాని ఉపయోగమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు చైర్మన్ గిరిబాబు పదులిస్తూ అభివృద్ధి పనులు నత్తనడకన జరగడం, కొన్ని వార్డుల్లో ఒక్కపని కూడా జరగకపోవడం అన్నది వాస్తవమే అయినప్పటికీ తమకు వచ్చిన ఆదాయంతో సాధారణ నిధులు వెచ్చించి కొన్ని ప్రాధాన్యత గల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.అయితే ఆదాయం పెంచుకొని, ప్రత్యేక నిధులు తెచ్చుకొని రానున్న కాలంలో అన్ని






అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని దీనిపై ఆందోళన చెందవద్దని చైర్మన్ గిరిబాబు అన్నారు. కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,ఇదే అంశాన్ని గౌతు సమావేశంలో లేవనెత్తిన కూడా వారికి బకాయి ఉన్న వేతనాలు నేటివరకు చెల్లించలేదని అన్నారు.పారిశుద్ధ్య కార్మికుల తో పనులు చేయించుకొని వారికి వేతనాలు చెల్లించకపోవడం సరైనది కాదని తక్షణమే వారి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అందుకు మున్సిపల్ కమిషనర్ రామారావు మాట్లాడుతూ కార్మికుల వేతనాలు చెల్లించడం తప్పక జరుగుతుందని ఇటీవల బిల్లుల జాప్యం కారణంగా ఆలస్యమైంది అన్నారు.కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా మాట్లాడుతూ తమ వార్డులో ఎన్నో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని పక్క వార్డులో 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు,మరో వార్డులో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతుండగా తన వార్డులో మాత్రం లక్ష రూపాయల అభివృద్ధి పనులతో సరిపెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని సభ దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిలర్ బోర చంద్రకళ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల పరిస్థితులను వివరించాలని కోరగా అందుకు కమిషనర్ రామారావు బదులిస్తూ దీనిపై ఇటీవలే విజయవాడలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని మరో వారం దినాలలో వాటి విధివిధానాలు వస్తాయని అప్పుడు పూర్తి సమాచారం అందించగలమని చెప్పారు. కౌన్సిలర్ గురిటి.సూర్యనారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గత ఆరు నెలల నుంచి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్ని వార్డులలో విద్యుత్ పోల్స్ సమస్య ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో పోల్స్ వచ్చాయని గతంలో ఇలాగే జరిగి ఉంటే మున్సిపాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగి ఉండేవని అన్నారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యుత్ మీటర్లు అమరికలో పేదలకు లేనిపోని నిబంధనలతో విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని అలా కాకుండా వారికి కొద్దిపాటి వెసులుబాటు ఇవ్వాలని కోరారు.కో ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో బయో టాయిలెట్స్, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అలాగే నిరుద్యోగులకు గ్రంథాలయాలలో అన్ని పత్రికలు, పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు డిక్కల ఆనంద్, జ్యోతి నాయకో, సప్ప అమ్మోజి ,డొక్కరి తులసి, సవర సోమేష్, బడగల సుజాత, అంబటి మాధురి, శిష్టు బృందావతి, జోగి సతీష్ ,సనపల సింహాచలం, కర్రి మాధవరావు, దున్న నిర్మల, బల్ల రేవతి, పోతనపల్లి ఉమా కుమారి,బోనెల చంద్రమ్మ, కోఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, సుజాత త్యాడి, మున్సిపల్ డి ఈ కనకరాజు, ఏఈలు టిపిఓ, సర్వేయర్ తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.సమావేశానికి మునుపు ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

# ఎన్టీపీసీ సింహాద్రి ఆధ్వర్యంలో ముత్యాలమ్మపాలెంలో వైద్య శిబిరం నిర్వహణ



పరవాడ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:సింహాద్రి ఎన్టిపిసి తన సామాజిక బాధ్యతల ను ఎల్లవేళలా నిర్వహిస్తుందని సింహాద్రి ఎన్టీపీసీ హెచ్ ఓ పి సమీర్ శర్మ అన్నారు. మండలంలో గల ముత్యాలమ్మపాలెంలో ఎన్టిపిసి సింహాద్రి పిఎస్సార్ నిధులతో వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరంలో జాలారిపేట, వెంకటపతిపాలెం, దలాయిపాలెం, ముత్యాలమ్మ పాలెం చుట్టుపక్కల గ్రామాల నుండి నివాసితులు కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 336 మంది లబ్ధిదారులకు ఉచితంగా వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టిపిసి హెచ్ఓపి సమీర్ శర్మ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ఎన్టిపిసి పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్యంవంతమైన వైద్య సేవలు అందించడమే కాకుండా గ్రామాల్లో సిఎస్సార్ నిధులతో గ్రామాల అభివృద్ధి ఎన్టిపిసి సింహాద్రి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో శిశువైద్యులు, ఆర్థోపెడిక్స్, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజీషియన్లు, డెర్మటాలజిస్ట్‌లతో సహా ప్రత్యేక వైద్యుల బృందం వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సమీర్ శర్మ, (హెచ్ఓపి, సింహాద్రి) ఎస్ మహాపాత్ర (డీజీఎం- హెచ్ఆర్), కేపీ.రావు (మేనేజర్, హెచ్ ఆర్), ఎస్పీ. సింగ్ (ఎగ్జిక్యూటివ్, సిఎస్ఆర్-హెచ్ఆర్) సహా సింహాద్రి నుండి సీనియర్ అధికారులుతోపాటు స్థానిక సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ,ఎంపిటిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఎన్నిక



మెంటాడ, మేజర్ న్యూస్: మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా మన్యంపురి అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బానోజీరావు అసిస్టెంట్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా నామినేషన్ ఒకే నామినేషన్ వేయడం వల్లన ఆయన్నె మెంటాడ మండల భారతీయ జనతా పార్టీ ఏకగ్రీవం అయిపోయింది ఎన్నికల అధికారి తెలియజేశారు. ఆయనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా పార్వతీపురం జిల్లా అధ్యక్షులు దారపురెడ్డి శ్రీనివాసరావు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మన్నిపూరి అప్పలనాయుడు 55 బూత్ నెంబర్లను అభినందనలు తెలుపుతూఆయనకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. బిజెపి సీనియర్ నాయకులు బోని చంద్రు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాలూరులో గ్రీవెన్స్



పార్వతిపురం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్) ను సోమవారం సాలూరులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు తమ సమస్యలను సాలూరులో సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా అధికారులందరూ సాలూరులో జరిగే పిజిఆర్ఎస్ కు హాజరుకావాలని ఆయన తెలిపారు. పీజిఆర్ఎస్ అనంతరం శంబర జాతరపై సంబంధించిన అధికారులతో సమా వేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

# ఈ భోనంగి లో రెవెన్యూ సదస్సు



పరవాడ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:మండలం లో గల ఈ.బోనంగి పంచాయతీలో సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు అధ్యక్షతన శనివారం ఉదయం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో స్థానికులు 24 అర్జీలు పెట్టుకున్నారు. అర్జీలు పెట్టుకున్న అర్జీదారులకి తొందరలోనే సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, ఎంపిటిసి గొర్లె వరలక్ష్మి ఎరుకునాయుడు, ఉప సర్పంచ్ మేడిశెట్టి వెంకటరావు, పరవాడ రి సర్వే డిటి, వీఆర్వో శ్రీకాంత్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డోర్ డెలివరీ మహోత్సవం

**రామభద్రపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో డోర్ డెలివరీ మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నరని ఏజెన్సీ నిర్వాహకులు నల్ల భాస్కరరావుతెలిపారు ఆర్టీసీ కార్గో విభాగము నందు ఈ డెలివరీ సౌకర్యం సెప్టెంబర్ 1 2021 సంవత్సరంలో ఈ సౌకర్యం ప్రారంభించారు 50 కేజీల వరకు బరువు బుకింగ్ చేసిన పార్సిల్ కొరియర్ ఇంటి వద్దకు చేరుతాయని అన్నారు పార్సిల్ కౌంటర్ నుంచి 10 కిలోమీటర్లు వరకు ఈ డెలివరీ అందించబడుతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 80 ముఖ్య పట్టణాల్లో ఈ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు ఈనెల 20 నుంచి వచ్చేనెల 19 వరకు దీనిపై ఆర్టీసీ అవగాహన కల్పిస్తుందని తెలిపారు ఈ అవకాశం కొరియర్స్ వినియోగించుకోవాలని తెలిపారు

# యువకుని అదృశ్యం



పరవాడ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :మండలంలో గల బొద్ద పువానిపాలెం గ్రామానికి చెందిన మోహన్ లక్ష్మణ్ పండు శనివారం ఉదయం నుండి కనిపించడం లేదని తల్లి కొలుసు కుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సీఐ మల్లికార్జునరావు అందించిన వివరాల మేరకు బొద్దపు వానిపాలెంచెందిన కొలుసు మోహన్ లక్ష్మణ్ 19 కొన్ని రోజులుగా మెంటల్ లక్షణాలతో బాధపడుతుండగా ఇంటివద్దే తల్లి జాగ్రత్తగా చూసుకుంటూ ఉందని అయితే శనివారం ఉదయం హఠాత్తుగా ఇంటి నుండి బయటకు వెళ్లిపోవడంతో తల్లి చుట్టుపక్కల వెతికి దొరకకపోవడంతో తమకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. లక్ష్మణ్ తప్పిపోయినప్పుడు గ్రీన్ కలర్ టీ షర్ట్ బ్లూ జీన్స్ షాట్స్ తో ఉన్నాడని ఇతని ఆచూకీ తెలిసినచో దగ్గరలోని పోలీస్ స్టేషన్కు గాని పరవాడ పోలీస్ స్టేషన్కు గాని తెలపాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు.

# గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే విదంగా దృష్టి సారించాలి

### ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీ వాస్తవ్



పార్వతీపురం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :ఐటీడీఏ పార్వతీపురం పరిధిలో లభ్యమయ్యే అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు యొక్క దిగుబడి, మార్కెటింగ్ పై దృష్టి సారించాలని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తన ఛాంబరులో డిఎంజిసిసి ట్రేడర్స్, మండల ఉద్యానవన శాఖాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో అటవీ ఉత్పత్తులు, దిగుబడితో పాటు మార్కెట్లో విక్రయాలు, వాటికి మద్దతు ధర తదితర అంశాలపై పీఓ అధికారులతో చర్చించారు. అటవీ ఉత్పత్తులకు ఎంత మేర మద్దతు ధర ప్రకటిస్తే గిరిజనులు లబ్ధి పొందుతారనే విషయమై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ సమీక్షా సమావేశంలో డిఎంజిసిసి ట్రేడర్స్, మండల ఉద్యానవన శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడ్డ వైసిపి నేతను శిక్షించాలి

**అరకులోయ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:**




దళిత ఎంపీడీవో పై దాడికి పాల్పడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.లవరాజు, కార్యాలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా గాలి వీడు ఎంపీడీవో జవహర్ బాబు పై జరిగిన దాడిని స్థానిక ఎంపీడీవో, ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. విధినిర్వహణలో ఉన్న ఎంపీడీవో పై దాడి జరగడం పట్ల స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారి లవ రాజు ఆధ్వర్యంలో కార్యాలయ ఉద్యోగులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# గిరిజన గ్రామాల్లో చురుగ్గా పల్లే పండగ పనులు

**రామభద్రపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



మండల పరిధిలో రావివలస గిరిజన పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమం కింద సిమెంట్ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి రావవలసపంచాయతీ లొల్లరపాడులో గ్రామంలో 16 లక్షల రూపాయలతో రెండు సిమెంట్ రోడ్ల పనులు చేపట్టారు ఈ పనులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ బెల్లాన రవికుమార్ పరవేక్షిస్తున్నారు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కుమార్ మానస పుత్రిక ఈ పల్లె పండగ కార్యక్రమం కింద గిరిజన గ్రామాల్లో సిమెంట్ రోడ్లు కాలువలు తాగునీటి సౌకర్యాలకు నిధులు మంజూరు చేశారు ఇప్పటికే మొదటగా విడత 16 లక్షల రూపాయలు ఈ పనులు జరుగుతున్నాయి రెండో విడత కింద లక్షల రూపాయలలో ప్రతిపాదనలు పనులకు సిద్ధం చేసి అధికారులు ఆమోదానికి పంపారు.

# సెలవు రోజుల్లో ప్రైవేట్ పాఠశాలలు తెరవరాదు

### ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓల సమావేశం

**నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



నరసన్నపేట మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పరీక్ష పే ప్రవేశ ప్రోగ్రాం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ శిక్షణ కార్యక్రమం, టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం డేటా ఆన్లైన్లో పొందుపరిచే విధానం, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, 10వ తరగతి ఉత్తీర్ణత పెంచేందుకు స్టడీ అవర్స్ నిర్వహణ మొదలగు విషయాలపై ధానోపాధ్యాయులకు అవగాహన కల్పించిన మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు. పాఠశాలల్లో పూర్తి చేయవలసిన ఆన్లైన్ పనులు అన్ని పాఠశాలలో త్వరగా పూర్తి చేయాలని, అపార్ పెండింగ్ ఉన్న పాఠశాలలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆధార్ అనుసంధానంతో ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రైవేట్ పాఠశాలలు ఆదివారము, సెలవు దినాలలో ప్రత్యేక తరగతుల పేరిట తెరవ రాదని, తెరిచినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ లు హెచ్చరించారు.

# మండలంలో యుటిఎఫ్ ప్రచార యాత్ర

డుంబ్రిగుడ, డిసెంబర్ 29 మేజర్ న్యూస్:- యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఆ సంఘం చేపడుతున్న ప్రచార యాత్ర శనివారం స్థానిక మండలంలో చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని కిలోగూడ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి మహేశ్వరరావు, మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ, ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కొత్తపేట పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు కొత్తపేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థుల అభ్యసనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి నాణ్యమైన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల పరిసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. అపార్ నమోదు ప్రక్రియలో పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

# గ్రామ వాలంటీర్లు సమస్యలు పరిష్కరించాలంటూ ర్యాలీ

**పెదబయలు, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

మండల కేంద్రంలో గత మూడు రోజులుగా గ్రామ వాలంటర్ల యూనియన్ అనుబంధం (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టి, పెదబయలు మండలంలో కేంద్రంలో వాలంటర్లు భారీగా అంబేద్కర్ కూడా నుండి స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక ఎంపీడీవో కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా( సిఐటియు) అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను నియమించి గ్రామస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ఇంటింటి అందించడానికి నియమించి నేడు అధికారంలో కోల్పోయిన తర్వాత గత వైసిపి ప్రభుత్వం తమకు వెట్టి చాకిరి చేయించుకుని గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా టిడిపి కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టో గ్రామ వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామ వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం ఒక్కొక్క వాలంటరీ కు పదివేల రూపాయలు నెలకు ఇస్తాం ఉద్యోగ భద్రత కల్పిస్తాం బక్కాయి పడిన ఏడు నెలలు జీతాలు ఇస్తాం అని చెప్పిన టిడిపి ప్రభుత్వం నేడు అధికారం చేపట్టి ఏడు నెలలు కావస్తున్న గ్రామ వాలంటీర్లకు ఇచ్చిన హామీలను గాలిలో వదిలేసింది బాబు వస్తే జాబు అనే విధంగా ప్రచారం చేసి బాబు అధికారంలో వచ్చిన తర్వాత ఉన్న జాబులన్నీ పీకే సారు విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి అధికారులు హెచ్చరించారు. ఈ వాలంటర్ల ర్యాలీ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన్ ధర్మన్న పడాల్, జె సునీల్ కుమార్, సంపూర్ణంగా మద్దతు తెలిపారు అలాగే గ్రామ వాలంటీర్ల సంఘం అనుబంధం( సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు, ఎం తాతబాబు, బంగారు పడాల్ ఉపాధ్యక్షులు ఎం కృష్ణారావు సిహెచ్ ప్రవీణ్ కుమార్ రాజు దిలీప్ రావణ వాల్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ : ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



మండలంలోని 25 గ్రామపంచాయతీలలోన అర్హులైన పింఛన్ల బ్ధిదారులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో పింఛన్లు పంపిణీ చేసే గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉద్యోగులందరితో పింఛన్లు పంపిణీ పై సమీక్షా సమావేశమును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జనవరి1వ తేదీ నూతన సంవత్సరం కావడం వలన ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు ఆయన అన్నారు ఈనెల 30వ తేదీనే బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వారి వద్ద భద్రపరుచుకోవాలని మరుచుట రోజు సాధ్యమైనంత త్వరగా సుమారుగా 100% ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## పంచాయితీ అభివృద్ధికి సహకరించాలి..

**శృంగవరపుకోట,డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**




పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోష్ కుమారి అన్నారు. పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ సంతోష్ కుమారి అధ్యక్షతన పంచాయతీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి సంతాపం తెలియజేశారు. అనంతరం సమావేశంలో డ్రైనేజీ మరియు రోడ్లు . త్రాగునీరు. పై చర్చ జరిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి అనురాధ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే లో రైతుల సమస్యలకు పరిష్కారం చూపాలి

### గ్రామ రెవెన్యూ సదస్సు లో పాల్గొన్న తహసీల్దార్ శ్రీను

**బొబ్బిలి రూరల్, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



బొబ్బిలి మండలం, కమ్మ వలస పంచాయతీ, ముత్తావలస గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు లో గౌరవ బొబ్బిలి తాసిల్దార్ ఎం శ్రీను తో పాటు సర్పంచ్ పిల్లా వసు%శీ%ధర పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రీ సర్వే సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని, రైతులు అందరికీ బ్యాంక్ లోన్ గాని, రిజిస్ట్రేషన్ గాని ఇబ్బందులు లేకుండా వీలైనంత తొందరగా పరిష్కారం చేయాలని గౌరవ తాసిల్దార్ కి తెలియచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వార్డు మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు: డిఎస్పి డిఎస్ఆర్విఎస్ఎన్ఆర్. మూర్తి

**టెక్కలి, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**



డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు నూతన సంవత్సర వేడుకలు నిబ్బందులను అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిఎస్పి డిఎస్ఆర్విఎస్ఎన్ఆర్. మూర్తి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకలు 12 గంటల నుండి 12:30 నిమిషాలు సమయంలోనే జరుపుకోవాలని తెలిపారు. రాత్రి సమయాలలో 12:30 తర్వాత బహిరంగమైన ప్రదేశాలలో మరియు రహదారులపై గుమీగూడరాదని, రహదారిపై బాణాసంచా కాల్చడం వంటి పనులు చేయకూడదని, రహదారులపై గుంపులు గుంపులుగా తిరగరాదని, పెద్ద సైరన్లు కొట్టుకుంటూ వాహనాలు నడపరాదని, మద్యం సేవించే వాహనాలు నడపకూడదని, రహదారిపై కేకలు అల్లర్లు వంటి పనులు చేయకూడదని అన్నారు. రహదారులపై డీజే మరియు పెద్ద శబ్దాలు వచ్చేలా డాన్సులు, పార్టీలు నిషేధమని తెలిపారు. రహదారులపై పెద్ద పెద్ద స్క్రీన్ లతో సినిమాలు ప్రదర్శించకూడదని, 12:30 గంటల సమయం తరువాత అత్యవసరం అయితే తప్ప, బయటికి రాకూడదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పోలీసు వారు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ ఉన్నారు.

**పోలీస్ పరీక్షలలో దళారులను నమ్మవద్దు..**

ఎచ్చెర్ల పోలీస్ గ్రౌండ్లో కానిస్టేబుల్ అభ్యర్థులకు జరగనున్న దేహధారుడ్య పరీక్షలలో అభ్యర్థులు దళారులను నమ్మవద్దని డిఎస్పి మూర్తి అన్నారు. ఫిజికల్ పరీక్షలలో ఉత్తీర్ణత చేయిస్తామని ఎవరైనా నమ్మిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఈ విషయంలో నిరుద్యోగ అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**అరకులోయ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:**



గిరిజన విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు.అరకులోయ మండల కేంద్రంలో గల డుంబ్రిగుడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఐటీడీఏ పీవో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో ఉపాధ్యాయుడి అవతారమెత్తిన ఆయన కొద్దిసేపు విద్యార్థులకు విద్యాబోధన చేసి ప్రశ్నలు వేసి జవాబులను వారి నుంచి రాబట్టుకున్నారు. ఈ సందర్భంగా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యాభ్యాసం చేస్తున్న గిరిజన బాలబాలికలకు భోజన సదుపాయం కల్పించాలని సూచించారు. గిరిజన విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన,ఏకలవ్య పాఠశాల నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.డుంబ్రిగుడ మండల కేంద్రంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణ దశలో ఉందని,ఆ నూతన భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత తొందరలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు.కొన్ని వివాదాస్పద కారణాలవల్ల భవన నిర్మాణంలో జాప్యం జరుగుతోందని,ఏది ఏమైనప్పటికీ స్థలంపై వచ్చిన వివాదాస్పద సమస్యను త్వరలో పరిష్కరించి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. అనంతరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనంలో నిల్వ ఉన్న నిత్యవసర సరుకులను,గుడ్ల నాణ్యత,సాంబారు రుచులను ఐటీడీఏ పీవో పరిశీలించి పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు.అదేవిధంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సిబ్బంది పనితీరు,విద్యా బోధన,క్రమశిక్షణ వంటి విషయాలపై ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, స్థానిక తహాసిల్దార్ ఎం.వి.వి.ప్రసాద్, స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, స్థానిక గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళీకృష్ణ,స్థానిక పద్మాపురం ఉద్యానవన కేంద్రం మేనేజర్ లకే. బొంజుబాబు,వీఆర్వో కళ్యాణ్,పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యదర్శి పాలక.రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగని ఇసుక తవ్వకాలు ఆందోళనలో రైతన్నలు

**రామభద్రపురం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:**

మండల పరిధిలో కొండకెంగువ ఏడు వంపులోగెడ్డ వద్ద ఇసుక తవ్వకాలు ఎదచ్చుగా జరగడంతో రైతుల ఆందోళన వ్యక్తం చేశారు ఆనకట్టు సమీపంలోతవ్వకాలు జరుగుతుండడంతో ఆన కట్టు ర్యాంపు లకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజులుగా ట్రాక్టరు నాటుబళ్లతో ఇసుక తవ్వకాలు అధికంగా జరుగుతున్నాయి దీనిపై ఇటీవల రైతులు తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది సమాచారం అందిన వెంటనే తాసిల్దారు ఆకుల సులోచన రాణి అక్కడ ఒక తలయారిని నియమించి ఎచ్చెర్కి బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ ఇసుక తవ్వకాలు ఎదచ్చుగా కొనసాగుతున్నాయి దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి..

### డిసెంబరు 30న నిరసన - వామపక్ష పార్టీలు

**బొబ్బిలి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:**



భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకరమైన, వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వామ పక్ష నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు డిసెంబర్ 30వ తేదీన బొబ్బిలి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద నిరసన దినం పాటించాలని వామపక్ష పార్టీలు కోరాయి. శనివారం సిఐటియు ఆఫీసు ప్రెస్ మీట్ లో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వర్మ, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకర్రావు, సిపిఐ బొబ్బిలి పట్టణ కార్యదర్శి ఎం, శ్రీనివాసరావు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వెలగాడి కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ను అవమానించే వారిని, ఎగతాళి చేస్తూ అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ గా మారిందని ఆ జపం ఏదో దేవుడిని తలచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అభ్యంతర కారమైన అమిత్ షా వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించాలని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ప్రజాసంఘాలను కోరారు. మనువాద సిద్ధాంతాన్ని జీర్ణించుకున్న అమిత్ షా అనుచిత వ్యాఖ్యలపై దేశమంతా నిరసనలు వ్యక్తమవుతున్న కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమిత్ షా కు మద్దతు పలకడం చూస్తే వీళ్ళ మనువాద సిద్ధాంతాన్ని తెచ్చి కుల,మత ఘర్షణలకు ప్రేరేపిస్తున్నట్లు కనబడుతుందని అన్నారు. 30వ తేదీ జరిగే నిరసన దినంలో అందరూ పాల్గొవాలని కోరారు ఈ ప్రెస్ మీట్‌లో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ ఎస్. గోపాల్, రాంబద్రపురం మండలం సిపిఎం పార్టీ నాయకులు బలస శ్రీను, కళాసి సంఘం కార్యదర్శి అడబాల అప్పారావు పాల్గొన్నారు.

## భారత క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి అభినందనలు : ఎంపీ కలిశెట్టి

**రణస్థలం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్ :**

ఐసీసీ ఆధ్వర్యంలో ఈరోజు ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లో భారత్ క్రికెటర్, తెలుగు తేజం, ఉత్తరాంధ్ర బిడ్డ శ్రీ నితీష్ కుమార్ రెడ్డి తన మొట్ట మొదటి సెంచరీ కొట్టినందుకుగాను ఉత్తరాంధ్ర ప్రజల తరఫున, అలాగే రాష్ట్ర ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తూ, క్రికెట్ చరిత్రలో నీ యొక్క ఆరంభం రాష్ట్ర మరియు దేశ ప్రజలకు, క్రికెట్ అభిమానులకు స్ఫూర్తినిస్తుంది, అలాగే విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరఫున అభినందనలు తెలియజేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు, విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కలిశెట్టి అప్పలనాయుడు ఈ ఘనతను సాధించినందుకు గాను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరఫున 25 లక్షలు రూపాయలు ప్రకటించడం అభినందనీ యకం, అలాగే భారతదేశానికి మరెన్నో విజయాలను తీసుకురావాలని ఎంపీ అప్పలనాయుడు నితీశ్ కుమార్ రెడ్డికి ఈమెయిల్ ద్వారా అభినందనలు తెలిపారు.

## అప్పారావు సేవలు అభినందినీయం

**రామభద్రపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కంట అప్పారావు సేవలు అభినందినీయమని తెలుగుదేశం నాయకులు రొంపల్లిఎంపీటీసీ భవిరెడ్డి శంకర్రావు తెలిపారు శుక్రవారం ఆత్మీయ సత్కారం వాళ్ల పోస్టులను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆశయ సాధనకు అంటరానితనవ్యతిరేకంగా పోరాటం కార్యశీలి ఐదు దశాబ్దాలుగా పల్లె పాటలునే పాటలుగా అల్లి ప్రజా చైతన్య కోసం తన కలం గలం ద్వారా ప్రజలను చైతన్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత అప్పారావుని అని ఆయనఅన్నారు ఈ నెల 3న చీపురుపల్లిజరుగునున్న జరుగున్న ఈ సదస్సులో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం గంట అప్పారావు జరుగునందుని తెలిపారు ఈ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు.

## మొలకెత్తిన ధాన్యాలను కొనుగోలు చేయాలి

### అధికారులు స్పందించడం లేదని రైతు ఆవేదన



**బొబ్బిలి రూరల్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్**

ఇటీవల వర్షాలకు ధాన్యం కుప్పలు తడిచిపోయింది అని రైతు రెడ్డి రాంప్రసాద్ తెలిపారు. బొబ్బిలి మండలం నారాయణప్ప వలస గ్రామానికి రైతు కు కాశిందొర వలస గ్రామ పరిధిల తన పొలంలో పండిన పంట వర్షం కారణంగా తడిసిపోయి మొలకలు వచ్చాయి. అధికారులు ఇప్పటివరకు స్పందించలేదంటూ తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## కందికొత్తల పండుగకి కురుపాం ఎంఎల్‌ఏ తోయక జగదీశ్వరికి ఆహ్వానం

### ఆదివాసి గిరిజన నాయకులు పిలుపు



**గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

గుమ్మలక్ష్మీపురం మినీ స్టేడియంలో నేటి ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న గిరిజనుల ముఖ్యమైన కందికొత్తల పండుగకు ఎమ్మెల్యే తోయక జగదీశ్వారికి ఆహ్వానించామని ఆదివాసి గిరిజన నాయకులు తెలిపారు. ప్రతి ఏటా డిసెంబర్ నెల చివరి వారంలో గిరిజనుల ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా మండలం మొత్తం మీద గిరిజనులతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న కందికొత్తల పండుగను ఈ ఏడాది కూడా ఘనంగా గిరిజనుల మధ్య నిర్వహిస్తున్నామని, ఈ మేరకు స్వచ్ఛమైన గిరిజనురాలు అయిన కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలిపారు. గిరిజనుల సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాటులు ప్రపంచ సమాజానికి తెలియ చేయుటకు జిల్లా స్థాయి కంది కొత్తల పడగ ఉత్సవం గుమ్మలక్ష్మీపురం మినీ స్టేడియంలో జరుపు కుంటున్నామన్నారు. ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికిన వారిలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ ఎన్. శేఖరం, రోబ్బా లోవరాజు,నాగభూషణం,శంకర్రావు,క్రాంతి, మండంగి రమణ, కొండలరావు,చలపతి, వుయక తిరుపతి,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్టేట్ బ్యాంకు సైకిళ్ల పంపిణీ




**పూసపాటి రేగ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్**

విజయనగరం స్టేట్ బ్యాంకు ప్రాంతీయ ప్రబంధకులు సురేష్ బాబు ఆధ్వర్యంలో పూసపాటిరేగ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సైకిళ్లను పేద విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు సమక్షంలో శనివారం అందజేశారు. స్టేట్ బ్యాంక్ సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన పేద విద్యార్థులను గుర్తించి ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 10 సైకిళ్లను రూ. 50 వేలు వరకు వెచ్చించి పేద పిల్లలకు అందజేశారు. పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై కూడా సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో గుర్తించి నిధులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కు ప్రధానోపాధ్యాయులు శంకర్రావు వివరించారు.ముఖ్యంగా 700 మంది విద్యార్థులు ఉండే ఈ పాఠశాలకు తాగునీటి సమస్య ఉండడంతో తాగునీటి సదుపాయంతో పాటు బాలికలకు సంబంధించిన మరుగుదొడ్లను కూడా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ రీజనల్ మేనేజర్ సురేష్ బాబును కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## డ్రైనేజ్‌కు శంకుస్థాపన

**రణస్థలం, డిసెంబర్ 29,మేజర్ న్యూస్:**

రణస్థలం పంచాయతీలో బావ రాజుపాలెంలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రణస్థలం సర్పంచ్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట బానుజీ నాయుడు వారి ఇబ్బందులు చూసి వారికి డ్రైనేజీ వ్యవస్థను శనివారం శంకు స్థాపన చేశారు. బావరాజుపాలెం వార్డ్ నెంబర్ పెద్ది చిన్నా రావు, పులప వెంకట్రావు, ఎంపిటిసి ప్రతి మజ్జి వెంకట రమణ, బావరాజ అప్పారావు, బిజెపి సభ్యురాలు రత్నం, సెక్రెటరీ చంద్రశేఖర్, విఆర్ఓ, సచివాలయం సిబ్బంది వెంకట్రావు కోరడ అప్పారావు,యువత యూత్ పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు

**ఆమదాలవలస, డిసెంబర్ 29, మేజర్ న్యూస్**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నిబద్ధత గల ఆర్థిక వేత్త ను మన దేశం కోల్పోయిందని అన్నారు. దేశం తీరని ఆర్థిక లోటులో ఉన్న సమయాన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన మహనీయుడు సింగ్ అన్నారు. ఆయన చేసిన పదవులు అన్నిటికీ వన్నె తెచ్చాయన్నారు. ఆర్బిఐ గవర్నర్ గా, ఫైనాన్షియల్ డైరెక్టర్ గా, దేశ ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలందించి తన జీవితాంతం దేశసేవకే అంకితం చేశారని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చేసిన సంస్కరణలు దేశ ప్రజల మదిలో చిరస్మరణీయంగా చెరగని ముద్ర వేసుకుంటాయని అన్నారు.

## పేదలపై విద్యుత్ ఛార్జీల భారం తగదు

### విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్సీపీ నిరసన

### -ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్




**ఆమదాలవలస, డిసెంబర్ 29, మేజర్ న్యూస్**

పేదలపై కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచి అధిక భారాన్ని మోపిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్సార్సీపీ పోరుబాట పేరిట నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించి, విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపిందన్నారు. ఈ చార్జీల పెంపు వలన పేదలకు అధిక మొత్తంలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు చంద్రబాబు అనేక హామీలిచ్చారని, అందులో భాగంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంపుదల ఉండదని ప్రజలను నమ్మించారని గుర్తుచేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ.వేలకోట్ల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. గతంలోనూ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలను అనేక కష్టాలకు గురిచేసిన చరిత్ర చంద్రబాబుదని అన్నారు. నేడు రాష్ట్రంలో మళ్లీ అదే చంద్రబాబు వల్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోయలేక ప్రజల నడ్డి విరుగుతోందన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన చంద్రబాబు నేడు ప్రజలను నిలువునా మోసం చేశారని తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు సబ్సిడీపై అందించే యూనిట్లు కూడా ఎత్తివేసారని చెప్పారు. బాదుడే బాదుడు అన్న చంద్రబాబు నేడు అదే ధోరణితో విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి, ఆమదాలవలస జడ్పిటిసి బెండి గోవిందరావు, సరుబుజ్జిలి మండల జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, పార్టీ నాయకులు పప్పల రమేష్, గురుగుబెల్లి శ్రీనివాసరావు, బొడ్డేపల్లి పద్మజ, ఖండాపు గోవిందరావు, బెవర మల్లేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో కార్యకర్తకు భరోసా..

### యువ నాయకులు లోకేష్ ఆలోచనతో కార్యకర్త నిధి- ఉత్సాహంతో సభ్యత్వ నమోదులో పాల్గొంటున్న ప్రజలు : టిడిపి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు

**నరసన్నపేట, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్**

నరసన్నపేట మేజర్ పంచాయతీ భవానిపురంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, రావాడ గణపతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సభ్యత్వ నమోదు పట్ల ప్రజలలో అమిత ఆసక్తి ఉందని, టిడిపి సభ్యత్వం ద్వారా కార్యకర్తకు సంక్షేమం గౌరవము లభిస్తుందని భావనతో ప్రజలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికై తహతహలాడుతున్నారని, వంద రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా రెండు సంవత్సరాల కాల పరిమితితో ప్రతి కార్యకర్తకు అందించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని, భారతదేశంలోని ఏ రాజకీయ పార్టీ ఇటువంటి సంక్షేమాన్ని కార్యకర్తకు అందించే నిర్ణయం తీసుకోలేదని, ఇది కేవలం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ ఆలోచనతో కార్యకర్త సంక్షేమానికి తీసుకున్న అద్భుత నిర్ణయమని, కార్యకర్త సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా యువ నాయకులు లోకేష్ కార్యకర్తల నిధిని రూపొందించి టిడిపి కార్యకర్త సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ఈ విధానంతో ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని మాజీ సర్పంచ్ టిడిపి, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు అన్నారు. పార్టీ పిలుపు ఇచ్చిన 100 రోజుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నేటి వరకు నరసన్నపేట పట్టణంలో సుమారు 5వేల సభ్యత్వ నమోదు పూర్తి చేసుకోవడం జరిగిందని, ఈనెల 31 తో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తవుతుందని, ఇంకా పెద్ద మొత్తంలో కార్యకర్తలుగా చేరేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి రావు, పట్టణ టిడిపి అధ్యక్షులు కింజరాపు రామారావు అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన..

**నరసన్నపేట, డిసెంబర్ 29. మేజర్‌న్యూస్**



నరసన్నపేట మేజర్ పంచాయతీ వీరన్న నాయుడు కాలనీ కమ్యూనిటీ భవనం వద్ద రోగులకు అనుకూలంగా ఉండే విధంగా రాంప్ నిర్మాణానికి, సిసి రోడ్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసిన నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లీ శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, 12వ వార్డు సభ్యులు గొలివి రామారావు, మేజర్ పంచాయతీ ఈవో పి ద్రాక్షాయిని, గ్రామపంచాయతీ ఈ పనుల నిర్వహణకు 1,50,000 రూపాయలు కేటాయించింది. కుష్టు రోగుల సౌకర్యార్థము శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి సూచనల మేరకు ఈ పనులు నిర్వహణకు ప్రతిపాదించినట్లు కూటమి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి, కింజరాపురామారావు, మొయ్యి హరికిషన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పై దాడి అప్రజాస్వామిక చర్య

### ఎంపీడీవో సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ

**బాడంగి. డిసెంబర్ 29. (మేజర్ న్యూస్):**



అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు పై వైసీపీ నేత సుదర్శన్ చేసిన దాడి అప్రజాస్వామిక చర్య అని ఉమ్మడి విజయనగరం జిల్లా ఎంపీడీవో సంఘం అధ్యక్షులు, బాడంగి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దాడిని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇలాంటి దౌర్జన్యాలు పునరావృత్తం కాకుండా అరికట్టాలని దాడి చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని ఆయన అన్నారు విధి నిర్వహణలో ఉన్న ఏ ఉద్యోగి పైననూ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు దాడి జరిగిన విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందించి ఖండనను తెలియపరచి పరామర్శకు వెళుతున్నటువంటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జిల్లా ఎంపీడీవో సంఘం తరఫున ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నారావారి పాలన నరకం చూపిస్తుందని మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి ఆరోపించారు..

### ఎన్నికల ముందు ఇచ్చే హామీలు వెంటనే అమలు చేయాలి,,

### విద్యుత్ ఛార్జింగ్ తగ్గించాలి లేదంటే ఉద్రిక్తం చేస్తాం,,

**కురుపాం, డిసెంబర్ 29, (మేజర్ న్యూస్):**



కురుపాం నియోజకవర్గంలో శుక్రవారం కురుపాం మండల కేంద్రంలో టిడిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం ను స్థానిక దూలికేశ్వర స్వామి ఆలయం దగ్గర నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు రాలేను నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పసుపు శ్రీవాణి వైయస్సార్సీపి మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాటిచ్చి మడం తిప్పడాన్ని ఎన్నికల హామీలు అమలు చేస్తామని విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచిందని మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి ఆరోపించారు అంతేకాకుండా కురుపాం నియోజకవర్గం పరిధిలో జిఎం వలస కృప మండలాల్లో ఉన్న గిరిజనుల కు ఒక నెల సంఖ్యలో బిల్లులు చెల్లించాలని బిల్లులు అందజేశారన్నారు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే లక్ష కోట్లు అప్పు తెచ్చిందని ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం స్పందించి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ప్రజలు తరఫున వైసిపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు అనంతరం ర్యాలీగా వచ్చి విద్యుత్ సబ్‌స్టేషన్కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి తో పాటు వైయస్సార్సీపి మన్యం జిల్లా అధ్యక్షులు పరిషత్ రాజు ఎంపీపీ శెట్టి పద్మావతి జెడ్పిటిసి సర్పంచులు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.